క్లుప్తంగా

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి


పనులను పరిశీలిస్తున్న వెంకటేష్

చీరాల: మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించడంతో పాటుగా అభివృద్ధి పనులను సత్వరంగా పూర్తి చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచించారు. మంగళవారం రాత్రి మున్సిపాలిటీలోని మసీదు సెంటర్‌లో నూతనంగా నిర్మాణం చేస్తున్న డ్రైనేజీ అభివృద్ధి పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంకటేష్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మాణం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

ఐసీడీఎస్ అధికారుల విచారణ



మార్టూరు: అంగన్ వాడీ కేంద్రంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఫిర్యాదుపై జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. బొబ్బేపల్లి గ్రామం ముస్లిం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో షేక్ నిలోఫర్ పౌష్టికాహారం విషయంలో అవకతవకలు పాల్పడుతుందంటూ అదే ప్రాంతానికి చెందిన షేక్ రఫీ అనే వ్యక్తి స్పందనలో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు జిల్లా ఐసీడీఎస్ అధికారి ఉమాదేవి స్థానికులను విచారించారు. కార్యక్రమంలో పర్చూరు ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీ ఉమాదేవి, సూపర్ వైజర్ కే పద్మ, స్థానిక మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురువులు.. భవిష్యత్‌కు పునాదులు

- ఘనంగా గురుపూజోత్సవం
- ఉపాధ్యాయులను సత్కరించిన విద్యార్థులు, నాయకులు
- సందడి చేసిన ఉపాధ్యాయులు

చీరాల అర్బన్/వేటపాలెం/చీరాల/చీరాల టౌన్/చీరాల రూరల్: భావితరాలను తీర్చిదిద్ది దేశాన్ని పురోగతిలో నడిపించే శక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. చీకటిని పోగొట్టి వెలుగును ప్రసాదించే ఏకైక వ్యక్తి గురువని పేర్కొన్నారు. దేశ రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. విఠల్‌నగర్‌లోని ఎస్‌ఏఆర్‌ఆర్‌ఎం హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పర్చూరు డీటీ ఉప్పలపాటి శ్రీనివాసరావు పాఠశాలలోని ఉపాధ్యాయులను సన్మానించారు. పూర్వ విద్యార్థిగా చదువుకున్న పాఠశాలలోని ఉపాధ్యాయులను ఆయన సత్కరించారు. తల్లిదండ్రులు తర్వాత గురువులదే ప్రథమ స్థానమని, విద్యార్థులను తీర్చిదిద్ది దేశ పౌరులుగా, డాక్టర్లుగా, సైంటిస్టులుగా తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం కె.వీరాంజనేయులు, ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు టి.నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సురేష్ బాబు, రామిరెడ్డి, సుధారాణి, భవాని, మీన, అనూష, ప్రసన్న పాల్గొన్నారు. అలానే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విఠల్‌నగర్‌లోని చైతన్య మనోవికాస కేంద్రంలో ఎస్‌బీఐ ముఖ్య కార్యనిర్వహణాధికారి రామానాయుడు హాజరయ్యారు. గురువులు నవసమాజ నిర్మాణాలకు మూలమని, భవిష్యత్ తరాలను తయారు చేయడంలో వారి పాత్ర బహు ప్రశంసనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఎ.నాగవీరభద్రాచారి, పి.శివాంజనేయ ప్రసాద్, రిటైర్డు ఎంఈఓ ఎస్.యల్లమందారెడ్డి, గాదె హరిహరరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.వెంకన్నబాబు, ప్రిన్సిపాల్ ఎస్.మాధురి తదితరులు పాల్గొన్నారు. అలానే కొత్తపేటలోని నారాయణ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని, అకడమిక్ డీన్ శ్రీకృష్ణమూర్తి, కో–ఆర్డినేటర్ అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ రాజేశ్వరి, అనంతకుమారి తదితరులు పాల్గొన్నారు.


చినగంజాంలో గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

పట్టణంలోని ఎన్‌ఆర్‌పీఎం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్, కోశాధికారి గొడవర్తి సుధాకర రావు, కార్యదర్శి అన్నంరాజు సుబ్బారావు, వెంకట రామప్రసాద్, ఎ.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులోని రోటరీ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్, ప్రొబస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పొంగడ దండ రవికుమార్, పలమర్తి బాలసుబ్రమన్యం, దొగుపర్తి బాలచంద్రమౌళి, పింజల రామలింగేశ్వరరావు, చేగుడి అశోక్‌బాబులను ఘనంగా సన్మానించారు. ప్రొబస్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకులు శ్రీరామమూర్తి, నాగమాంబ, రంగనాయకులు, దంతం వెంకట సుబ్బారావులను ఘనంగా సన్మానించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణరావు, ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు, సెక్రటరీలు శ్రీమంతుల లక్ష్మణరావు, పీవీఎస్ శర్మ, అక్రిడిటేషన్స్ డైరక్టర్ సీఎస్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వేపల్లి సేవలు మరువలేనివి..

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని ఉపాధ్యాయులు అన్నారు. మండల కేంద్రం కొరిశపాడు జగ్జీవన్ నగర్‌లోని ఎంపీపీ స్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ సాధినేని, ఎంపీడీవో సురేష్‌బాబు హెచ్‌ఎం మురళీకృష్ణ, ఈవో దుర్గాభవాని చిన్నారులు పాల్గొన్నారు.


నూజిళ్లపల్లి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

జే.పంగులూరు మండలం నూజిళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం వీరాంజినేయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను, ఉపాధ్యాయుల విలువలను తెలియజేశారు. అనంతరం సర్వేపల్లి చిత్రపటానికి పూజ మాలలు వేసి నివాళులర్పించారు.

గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా బల్లికురవ మండలంలోని 57 పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో నిర్వహించి ఉపాధ్యాయులను సత్కరించారు. సోమవరప్పాడు ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎస్. రామ్మోహన్‌ను సత్కరించారు.

అద్దంకి బొమ్మనంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హెచ్‌ఎం సీహెచ్‌వీ శ్రీనివాసమూర్తి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయుడు శృంగవరపు నాగేశ్వరరావును సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి, కోవి శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పీ. శంకరరావు, పి. వెంకటరావు, కె. హనుమంతరావు పాల్గొన్నారు. మండలంలోని చక్రాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కెవీ శ్రీనివాసరావు అధ్యక్షతన గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రభుత్వ కేఆర్కే డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ మోహన్‌రావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది..

చినగంజాం/యద్దనపూడి/మార్టూరు/కారంచేడు: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు జరిపించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కారంచేడు ఎన్‌టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఒక చిన్నారి ఉపాధ్యాయురాలి అవతారంతో విద్యార్థుకు చక్కగా పాఠాలు బోధించే నాటికను ప్రదర్శించి అబ్బురపరిచారు. కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు బీ బాబు, బీ శ్రీనివాసరావులను విద్యార్థులు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యన్నారాయణ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కొరిశపాడులో రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అతిథులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్చూరు మండలంలోని కొమర్నేనివారిపాలెం ఎంపీయూపీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారులు ఎంవీ సత్యనారాయణ, పీ వెంకటరామయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, గ్రామ సర్పంచ్ రొటేరియన్ ఎం వెంకట సుబ్బయ్య, కోమటి ఆంజనేయులు, పోలిశెట్టి చంద్రం పాల్గొన్నారు.

విద్య నేర్పి జీవితానికి మంచి మార్గం చూపిన గురువులను పూజించడం గొప్ప సంప్రదాయం అని రిటైర్డ్ విద్యుత్ ఈఈ కుర్రి రామసుబ్బారావు, గీతా ట్రస్ట్ అధినేత వలివేటి మురళీకృష్ణలు అన్నారు. గురుపూజోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ ఎం డీ రత్నకుమారి, పూర్వ విద్యార్థులు వలివేటి విశ్వనాథబాబు, బొనిగల భానురాజు, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంకొల్లులోని నివేదిత పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ పోతినేని సుధాకర్ అధ్యక్షతన సర్వేపల్లి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోరంట్ల సుబ్బారావు, అకాడమిక్ డైరెక్టర్ ఏరువ సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


విఠల్‌నగర్‌లోని ఎస్‌ఏఆర్‌ఆర్‌ఎం హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం


మార్టూరులో ఉపాధ్యాయుడికి సత్కారం


వేటపాలెంలో విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రోటరీ సభ్యులు


కొమర్నేనివారిపాలెంలో గురువులను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు


అద్దంకి కేఆర్కే డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

చినగంజాం మండలంలోని మున్నం వారి పాలెం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. ఎస్ చంద్రశేఖర్, ఎస్ నాగమల్లేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు


ఎమ్మెల్యే రఘుపతి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న నాగిరెడ్డి


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుమార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రఘుపతి

జే.పంగులూరు: గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలో పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల ఎమ్మెల్యే కోనా రఘుపతి, జేసీ సీహెచ్ శ్రీధర్, డీఈవో రామారావుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. పంగులూరు మండల పరిధిలోని బూదవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పీఎస్ టీచర్‌గా పనిచేస్తున్న కాల్వ సోమశేఖర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డు అందుకున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా యద్దనపూడి టీచర్లు..

యద్దనపూడి: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని పూనూరు ఉన్నత పాఠశాలలో ఇంగ్లిషు టీచర్‌గా పనిచేస్తున్న మోదుగుల నాగిరెడ్డి, యద్దనపూడి ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న ఆవులూరి కుమార్‌లు అవార్డులు స్వీకరించారు. వీరిని ఎంఈవో పీ సుబ్రమణ్యేశ్వరరావు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రభూజీకి ఘన సత్కారం..

కారంచేడు: మండలంలోని కుంకలమర్రు ఉన్నత పాఠశాలలో మాథ్స్ టీచర్‌గా పనిచేస్తున్న మొలబంటి ప్రభూజీకి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కేంద్రంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం పద్మావతిలు అభినందించారు.

ఈపూరుపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న అత్తలూరి మధుమతి బాపట్ల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

బల్లికురవ: మండలంలోని కొణిదెన యజ్ఞనారాయణ మెమోరియల్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్) ఎస్ ఆదామ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన సందర్భంగా మంగళవారం బాపట్లలో ఎమ్మెల్యే కోనా రఘుపతి, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, డీఈవో ఈవీజే రామారావు, ఏపీటీఎఫ్ నేతలు చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం పురస్కారాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఎంఈవో వస్త్రం నాయక్, రమేష్‌బాబు, హెచ్‌ఎం కేబీ వెంకటేశ్వరరావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ, జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య ప్రత్యేకంగా అభినందించారు.


అవార్డు అందుకుంటున్న సోమశేఖర్


బాపట్లలో అవార్డు తీసుకుంటున్న ప్రభూజీ


అవార్డు అందుకుంటున్న ఏపీ మోడల్ స్కూల్ టీచర్ మధుమతి


బల్లికురవ: ఉపాధ్యాయ పురస్కారం అందుకుంటున్న ఆదాం

తుఫాన్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

చినగంజాం: మత్స్యకారులు తుఫాన్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెరైన్ ఎస్సై ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పల్లెపాలెం పంచాయతీ పెద్దపల్లెపాలెం గ్రామంలో సీతారామాలయం ప్రాంగణంలో వైఎస్సార్ మత్స్య సాగుబడి రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. తుఫాన్ హెచ్చరికలు గురించి మత్స్యకారులకు ఆయన వివరించారు. మత్స్యకారులకు విపత్తు నిర్వాహణపై అవగాహన కల్పించారు. తుఫాన్ సమయంలో మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకి వెళ్లరాదని, బోట్లను, వలలను సురక్షితమైన ప్రదేశంలో పెట్టుకోవాల్సిందిగా సూచించారు. మత్స్యశాఖ గ్రామ మత్స్య సహాయకులు ఎన్ పుల్లారావు మత్స్యకారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాగర్ మిత్ర జీ లావణ్య, మత్స్యకారులు, బోటు యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

చీరాల అర్బన్: కృష్ణాష్టమి సందర్భంగా పట్టణ పరిధిలోని నారాయణ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని చిన్నారులు కృష్ణుని, రాధా, గోపికలుగా వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణాష్టమి నృత్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పావని, అకడమిక్ డీన్ శ్రీకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసింది టీడీపీనే


లబ్ధిదారురాలికి నూతన పింఛన్ అందిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి: గత టీడీపీ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేసింది.. మేనిఫెస్టోను ఆన్‌లైన్ నుంచి మాయం చేసిన ఘనత చంద్రబాబుదేనని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య విమర్శించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఎందుకు చేస్తున్నాడో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. కేవలం సాయింత్రం పూట నడకలా మారిందని ఎద్దేవా చేశాడు. పింఛన్ల పంపిణీపై టీడీపీ ఆరోపణలు అర్థరహితం అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతామని చెప్పారని గుర్తుచేశారు.

జనానికి అబద్ధాలు చెప్పి ఏదో విధంగా తాము అధికారంలోకి రావాలని టీడీపీ చూస్తోందన్నారు. చెప్పిన మాట నిలబెట్టుకుని తన తండ్రి బాటలో నడుస్తున్నాడన్నారు. మున్సిపల్ పరిధిలోని 10 సచివాలయాలకు సంబంధించి రెండు విడతల్లో మొత్తం 247 నూతన పింఛన్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలో మొత్తం 328 కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మునిసిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, పట్టణ నాయకుడు కాకాని రాధాకష్ణమూర్తి, వైస్ చైర్మన్లు దేశు పద్మేష్, కే అనంతలక్ష్మి, నందిరెడ్డి రమేష్, కొల్లా భువనేశ్వరి, పూనూరి సరేంద్ర, పీడీసీసీ బ్యాంకు డైరక్టర్ సోనీ, కౌన్సిలర్లు, కో అప్షన్ మెంబర్లు, వార్డు ఇన్‌చార్జులు, ఎంపీపీ అవిశన జ్యోతి, ఎంపీడీవో దేశసేన కుమారి, స్థానిక నాయకులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.


కొరిశపాడులో నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న కృష్ణచైతన్య

మేదరమెట్ల: కొరిశపాడు మండల కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీలో కృష్ణచైతన్య పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన 367 పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ సుశీల, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

17న టైలర్స్ మహాసభ

చీరాల టౌన్: ఒంగోలులో ఈనెల 17న జరగనున్న టైలర్స్ మహాసభలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లోని టైలర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ టైలర్స్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్‌పర్సన్ షేక్ సుభానీబీ సూచించారు. మంగళవారం చీరాల వచ్చిన ఆమె టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్ర మహాసభకు సంబంధించి కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసభకు మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, హ్యాండ్లూమ్ కమిషనర్ ఎం.ఎ.నాయక్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత హాజరవుతున్నారన్నారు. సమావేశంలో టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విక్కి నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు షేక్ మగ్దుమ్ బాషా, సీనియర్ టైలర్లు వై.జ్ఞానేశ్వరరావు, ఎస్డీ జానీ, షేక్. నసీబా, బాషా తదితరులు ఉన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ సుబానీబీ

వదలని వాన ముసురు

చీరాల: అల్పపీడన ప్రభావంతో గత రెండురోజులుగా కురుస్తున్న వానలు మంగళవారం కూడా వానముసురుతో అల్లుకుంది. ఉదయం కొద్దిగా ఎండ వచ్చిన మధ్యాహ్నం నుంచి వాన కురుస్తూనే ఉంది. వాన ఎప్పుడు పడుతుందో.. అర్థం కాని పరిస్థితి నెలకొంది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిల్వ చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే అన్నదాతలు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


చీరాల బస్టాండ్ సెంటర్ వద్ద చేరిన నీరు

పోలింగ్ స్టేషన్ల పరిశీలన


పోలింగ్ స్టేషన్‌ని పరిశీలిస్తున్న ఆర్డీవో సరోజిని

వేటపాలెం: పోలింగ్ స్టేషన్‌ల్లో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆర్డీవో పీ సరోజిని ఆదేశించారు. మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల పరిధిలో గల 69 పోలింగ్ స్టేషన్‌లను ఆర్‌డీఓ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల ఎప్పడు వచ్చినా పోలింగ్ స్టేషన్‌లు సిద్ధంగా ఉండాలన్నా ఆదేశాల మేరకు పరిశీలించామని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యంతో పాటు దివ్యాగులకు ర్యాప్‌లు, మరుగు దొడ్ల సౌకర్యం వంటి వసతులు ఉన్నాయా లేదా పరిశీలించామన్నారు. వీరి వెంట తహశీల్దార్ అశోక్‌వర్ధన్, సర్వేయర్ సాయి ఉన్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపై జాగ్రత్తలు అవసరం

చినగంజాం: ఫ్లోరోసిస్ వ్యాధిపై విద్యార్థులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్సల్టెంట్ అధికారి డాక్టర్ వీ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ నివారణ కార్యక్రమం స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఈ ప్రశాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం సౌజన్య సూచనల ప్రకారం ఆయన మండలంలోని చినగంజాం పీహెచ్‌సీ పరిధిలోని పెదగంజాం గ్రామంలో పర్యటించారు. ఎంపీపీ స్కూల్ మెయిన్ నందు 120 మంది విద్యార్థులకు ఫ్లోరోసిస్ పరీక్షలు చేయగా ఇద్దరు విద్యార్థులను గుర్తించారు. వారికి విటమిన్ సీ, కాల్షియం మల్టీ విటమిన్స్ టాబ్లెట్‌లు వాడాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ చిరంజీవి, హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.